**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : జూలై 3, 2017.**

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

# మద్యంపై మహిళల ఆందోళనలకు మద్దతు

మహిళా లోకం మద్యంపై యుద్ధం ప్రకటించింది. విచ్చలవిడిగా మద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడంతో అనేక కుటుంబాలు చితికిపోతున్నాయి. మహిళలపై హింస, నేరాలు పెరిగాయి. మహిళలు ఎక్కడికక్కడ ఆందోళనలు చేయడం, తిరగబడడం ప్రారంభమైంది. హైవేలకు 500 మీటర్ల లోపు మద్యం షాపులుండరాదని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం నియంత్రణ హామీని అమలు జరపకపోగా బెల్టుషాపుల విస్తరణను ప్రోత్సహించింది. 2017 నూతన ఎక్సైజ్ పాలసీలో 87 బార్లకు అదనంగా పర్మిషన్లను మంజూరు చేసింది. ఆదాయం తప్ప ప్రభుత్వానికి శాంతి భద్రతలు పట్టలేదు. మహిళలపై హింస, నేరాల నివారణ, అత్యాచారాల నివారణ పట్టలేదు. ఈ నేపథ్యంలో మహిళల్లో ఆగ్రహావేశాలు పెరుగుతున్నాయి. మహిళా సంఘాలు, సంస్థలు, వ్యక్తులు కలిసి మద్యంపై ఐక్య ఆందోళన ప్రారంభం అయ్యింది.

ఇప్పటికైనా మించిపోయింది లేదు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానం మేరకు బెల్టుషాపులు వెంటనే రద్దుచేయాలి. మద్యం షాపులు, బార్ల విస్తరణను నివారించాలి. ప్రజలు అభ్యంతరాలు తెలిపినచోట షాపులను అనుమతించరాదు. మద్య నియంత్రణ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్రకమిటీ డిమాండ్ చేస్తోంది. మద్య నియంత్రణకోసం మహిళాలోకం చేస్తున్న ఆందోళనలకు ప్రజలు, ప్రజాతంత్రవాదులు మద్దతివ్వాలని కోరుతున్నాం.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి